# మాతృవేదన పాఠ్యాంశ కవి - నన్నయ

1. మాతృవేదన పాఠ్యాంశం ఏ ప్రక్రియకు చెందింది?

జ. ఇతిహాస కవిత

2. రామాయణ, మహాభారతాలను ఏమంటారు?

జ. ఇతిహాసాలు

3. ఇతిహాసాలు గ్రంథస్థం కాకముందు ఏ రూపంలో ఉండేవి?

జ. ఆశు రూపంలో

4. ఇతిహాసంలో దేనికి ప్రాధాన్యత ఉంటుంది?

జ. కథా కథనానికి

5. మాతృవేదన పాఠ్యాంశం భారతంలో ఏ పర్వంలో ఉంది?

జ. ఆదిపర్వంలో

6. మహాభారతం ఆది పర్వంలోని అష్టమాశ్వాసం నుంచి తీసుకున్న పాఠ్యాంశం?

జ. మాతృవేదన

7. మందపాలుడు, ఎవరి వల్ల నలుగురు కుమారులను పొందాడు?

జ. జరిత

8. జరితారి సారిసృక్క, అస్తంభమిత్రుడు, ద్రోణుడు ఎవరి కుమారులు?

జ. జరిత– మందపాలుడు అనే ముని కుమారులు

9. జరిత తన కుమారులతో ఎక్కడ నివసించేది?

జ. ఖాండవ వనంలో

10. ఖాండవ వనాన్ని దహిస్తున్న అగ్నికి తోడ్పడుతున్నదెవరు?

జ. కృష్ణార్జునులు

11. తన కుమారులను రక్షించమని అగ్నిని ప్రార్థించిందెవరు?

జ. మందపాలుడు

12. 'బిలంలోని ఎలుక వల్ల చావడం కంటే ఈ మంటల్లో కాలి పుణ్యలోకాలను పొందుతామన్నది' ఎవరు?

జ. జరితారి

13. ''విధికృతం గడవనేరగ లావే'' ఏ పాఠ్యాంశంలోనిది?

జ. మాతృవేదన

14. ఈ కింది పదాలకు అర్థాలు ?

జ. గుల్మం = పొద　　కృచ్ఛ్రంబు = కష్టం, బాధ

జవంబు = వేగం　　అలఘులు = గొప్పవారు

15. శిఖ పదానికి నానార్థాలు ?

జ. సిగ, కొన, కిరణం, కొమ్మ

16. విధి పదానికి నానార్థాలు ?

జ. బ్రహ్మ, విధం, పని

17. బ్రహ్మ పదానికి పర్యాయ పదాలు ?

జ. పరమేష్ఠి, ధాత, విధాత

18. పక్షి పదానికి పర్యాయ పదాలు

జ. ఖగం, విహంగం, పులుగు

19. సంస్కృతంలో రచించిన తెలుగు వ్యాకరణ గ్రంథం?

జ. ఆంధ్రశబ్ద చింతామణి

20. 'ఆంధ్రశబ్ద చింతామణి' కర్త ?

జ. నన్నయ

21. నన్నయ అలభ్య కృతులు ?

జ. చాముండికా విలాసం, ఇంద్ర విజయం

22. నన్నయ అనువదించిన ఆంధ్ర మహాభారతం ఏ కావ్య ప్రక్రియకు చెందింది?

జ. చంపూకావ్య ప్రక్రియ

23. నన్నయ భారతావతారికలో తన వివరాలు తెలిపే పద్యాన్ని ఏ పురుషలో రాశాడు?

జ. ప్రథమ పురుషలో